www.manaveluguepaper.in

# మన వెలుగు

తెలుగు దినపత్రిక — ప్రతి అక్షరం జనం కోసం

www.manaveluguepaper.in

సంపుటి:1 సంచిక:222 | మంగళవారం 14-4-2026 | పేజీలు:4 | వెల:3

## రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత



4లో..

# కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి
- 5కోట్లకు పైగా పోర్టల్ సందర్శన
- 70 లక్షల మంది లాగిన్ అయ్యారు
- 3.80లక్షల మందికి పాస్‌బుక్‌లు జారీ
- పాతసర్వే పద్ధతులకు స్వస్తి- రోవర్లతో సర్వే
- ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్ 13: బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది తీసుకొచ్చిన భూభారతి చట్టం రాష్ట్ర చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తుందన్నారు. ఈనెల 14తో భూభారతి అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తన కార్యాలయంలో అధికారులతో సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఒక చట్టానికి ఏడాది పూర్తయిన సందర్భం మాత్రమే కాదని, రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు కొత్త శకానికి నాందిపలికిన రోజు అని వ్యాఖ్యానించారు. 'భూ భారతి'కి ముందు, ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై చర్చించారు. ఈ చట్టం తీసుకొచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను మంత్రి గుర్తు చేశారు. నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలోనే చరిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను **మిగతా 2లో..**



# మహిళా బిల్లు ముసుగులో దక్షిణాదిపై కుట్ర

### మహిళా కోటాతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టొద్దు

- అసెంబ్లీలో మహిళా కోటాను వెంటనే అమలు చేయండి
- నియోజకవర్గాల పునర్విభజనపై 'హైబ్రిడ్ మోడల్' ప్రతిపాదన!
- ఉత్తరాది పెత్తనానికి మోదీ వ్యూహం..
- డీ లిమిటేషన్‌పై సమష్టిగా చర్చించాల్సిందే
- కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 13: అసెంబ్లీ సీట్లలో మహిళా కోటా వెంటనే అమలు చేయాలని కేంద్రాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ పేరుతో డీలిమిటేషన్‌ను ముందుకు తేవద్దని సూచించారు. డీలిమిటేషన్‌పై కేంద్రం తీరు సరైనది కాదన్నారు. మహిళా రిజర్వేషన్, లోక్‌సభ డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని తెలిపారు. జనాభా ఆధారిత **మిగతా 2లో..**

### దార్శనికుడు అంబేడ్కర్
### స్మరించుకున్న సీఎం రేవంత్

హైదరాబాద్, ఏప్రిల్ 13: రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేడ్కర్ చేసిన కృషిని కొనియాడారు. దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలు, మహిళల సాధికారతకు ఆయన నిరంతరాయంగా కృషి చేశారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తుకు దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేడ్కర్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. అణగారిన వర్గాల ప్రజల హక్కులకు ఆయన చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఆ మహనీయుని ఆశయాల సాకారానికి మనమంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు **మిగతా 2లో..**

### వొచ్చే విద్యా సంవత్సరానికి
# డిగ్రీ ప్రవేశాలు

- 15నుంచి సీట్ల భర్తీకి తొలి విడత ప్రక్రియ
- 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్, ఏప్రిల్13: రాష్ట్రంలో వొచ్చే విద్యా సంవత్సరం 2026–27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది.అర్హులైన విద్యార్థులు రూ. 200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ పక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ పక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు **మిగతా 2లో..**

# మరోమారు ఎదురు కాల్పులు

- మోస్ట్ వాంటెడ్ మహిళా మావోయిస్టు రూపీ మృతి
- సిద్దిపేట జిల్లా వాసిగా గుర్తింపు
- అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్





భద్రాచలం, ఏప్రిల్ 13 : సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరో సారి తుపాకుల మోత మోగింది. బస్తర్ అటవీ ప్రాంతంలో సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మోస్ట్ వాంటెడ్ మహిళా మావోయిస్టు రూపీ అలియాస్ భాగ్య మృతిచెందారు. బస్తర్ అటవీ ప్రాంతంలో నక్సల్స్ సమావేశమయ్యారనే పక్కా సమా చారంతో భద్రతాబలగాలు కూమింగ్ నిర్వ హించాయి. కాంకేర్ జిల్లాలోని చోటే భేటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మచ్చుపల్లి, హిం దూ అటవీ ప్రాంతంలోకి ప్రవేశించిన బల గాలకు మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ సంఘటనలో ఏరియా కమిటీ సభ్యురాలు రూపి అలియాస్ భాగ్య మృతిచెందారు. ఘటనా స్థలం వద్ద ఒక పిస్టల్, మందు గుండు సామగ్రి, ఇతర వస్తువులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్ కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారిని పట్టుకోవడానికి డ్రోన్ సర్వెలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలను ఉపయోగిస్తున్నట్లు సమాచారం. రూపీపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు తెలుస్తోంది. రూపి 2025లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత విజయ్ రెడ్డి భార్యగా గుర్తించారు. ఈ ఎన్‌కౌంట ర్‌ను కాంకేర్ జిల్లా ఎస్పీ నిఖిల్ రాకేష్ ధ్రువీకరించారు. రూపీ స్వస్థలం సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలంలోని ధర్మా రం గ్రామం గా గుర్తిం చారు. 2004లో మావోయిస్టు పార్టీలో చేరి ఉద్యమబాట పట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంచి గుర్తింపు సాధించారు. కాగా, గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు.



# 20న కేసీఆర్ సభకు ఏర్పాట్లు

- నియోజకవర్గాలవారీగా ఇన్‌చార్జిల నియామకం

జగిత్యాల, ఏప్రిల్ 13 : జగిత్యాలలో ఈనెల 20న జరగనున్న బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు(కేసీఆర్) భారీ బహిరంగ సభ కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇన్‌చార్జిలను ప్రకటించారు. సభకు జన సమీకరణ, ప్రాంగణ ఏర్పాట్లు నిర్వహణ **మిగతా 2లో..**

### దేశ ఔన్నత్యాన్ని నిలిపేందుకు కృషి చేసిన దార్శనికుడు అంబేడ్కర్
### మాజీ సీఎం కేసీఆర్ కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 13 : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని **మిగతా 2లో..**

### వికసిత భారత్ లక్ష్య సాధనలో
# మినరల్స్ కూడా కీలకమే


- మినరల్ రంగంలో ఆత్మనిర్భరత భారత్‌పై ప్రత్యేక దృష్టి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్13: ప్రపంచ వ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ / స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఇప్పటి వరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్స్‌ల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌రేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని.. త్వరలోనే 11 బ్లాక్స్‌లకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుమతుల పక్రియను సరళీకరించడం, 24 మినరల్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడం, త్వరగా ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యలు తీసుకోనున్నట్లు కిషన్ రెడ్డి వివరించారు. స్క్రా నుంచి మినరల్స్ రీసైక్లింగ్‌పై **మిగతా 2లో..**

# మళ్లీ యుద్ధ మేఘాలు

- ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయెల్ సమాలోచనలు
- ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన



వాషింగ్టన్, ఏప్రిల్13: అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు **మిగతా 2లో..**

### హర్మూజ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

- దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు
- ఘాటుగా హెచ్చరికలు చేసిన ఇరాన్

హర్మూజ్‌ను దిగ్బంధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ మరోసారి ఘాటుగా స్పందించింది. హర్మూజ్ ఇప్పటికీ తమ నియంత్రణలోనే ఉందని పేర్కొంది. శత్రువులు ఏ చిన్న పొరపాటు చేసినా ప్రమాదం తప్పదని హెచ్చరించింది. అంతకు ముందు ఇరాన్ సైనిక దళం (ఐఆర్‌జీసీ) కూడా ట్రంప్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. హర్మూజ్ వైపు వచ్చే యుద్ధ నౌకలపై దాడి చేస్తామని హెచ్చరించింది. పౌర నౌకల రాకపోకలకు మాత్రం ఎలాంటి ఇబ్బందీ ఉండదని భరోసా ఇచ్చింది. యుద్ధ నౌకలు వస్తే మాత్రం కాల్పుల విరమణను ఉల్లంఘించినట్టేనని స్పష్టం చేసింది. ఇక యూఎస్‌తో చర్చలు విఫలం కావడంపై ఇరాన్ మంత్రి అరాగ్చీ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 47 ఏళ్ల తరువాత జరిగిన అత్యున్నత స్థాయి చర్చలకు తాము **మిగతా 2లో..**

# గాలి మోటార్లలో సీఎం, మంత్రుల విహారాలు

- ఎవరికీ పట్టని రైతుల కష్టాలు
- ప్రతి గింజనూ మద్దతు ధరకు కొనాల్సిందే
- బీఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్



సదాశివపేట,ఏప్రిల్ 13: కోటా సాకుతో శనగలు, మక్కలు, జొన్నల కొనుగోళ్లు నిలిపివేసి రైతులను నిలువునా ముంచుతున్నారని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు ఆరోపించారు. సదాశివపేట రైతు సేవా కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. కోటా అయిపోయిందంటూ కొనుగోళ్లు నిలిపివేయడంతో వారం రోజులుగా అక్కడే పడిగాపులు కాస్తున్న రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు లేక పంట దళారుల పాలవుతున్నదని, శనగలపై ఎకరానికి రూ.10 వేల నష్టం వాటిల్లిందని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన బోనస్ హామీ పూర్తిగా బోగస్ అని, నేడు కనీస మద్దతు ధరకూ దిక్కులేదని వ్యాఖ్యానించారు. ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల రైతులు శనగలు కొనడం లేదని తమ దృష్టికి తేవడంతో ఇక్కడి డీసీఎంఎస్ సెంటర్‌కు వచ్చామని, రైతులను, నిర్వాహకులను అడిగితే కోటా అయిపోయిందని చెబుతున్నారని తెలిపారు. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు గల్లీకి ఎక్కువ.. ఢిల్లీకి తక్కువ అన్నట్లుగా తయారయ్యారు.. గాలి మోటార్లలో కేరళ, ఢిల్లీ పర్యటనలు చేస్తూ బిజీగా ఉన్న వారికి రైతుల కష్టాలు పట్టడం లేదని ఎద్దేవా చేశారు. సదాశివపేటలో కొత్తగా శనగలు కొనకపోగా, ఇప్పటికే కొన్న వాటికి బిల్లులు కావడం లేదన్నారు. బస్తాలు ఖాళీ చేసి రైతులకే వెనక్కి ఇచ్చేస్తున్నారని, వారం రోజులుగా పడిగాపులు కాస్తున్నామని మొగలయ్య లాంటి రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్నారు. మార్కెటింగ్ శాఖ మంత్రి, సివిల్ సప్లైస్ మంత్రి, ముఖ్యమంత్రి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు.**మిగతా 9లో..**

manaveluguepaper.in GSTIN: 36AZCPN8662J2ZU
మన వెలుగు
తెలుగు దినపత్రిక ప్రతి అక్షరం జనం కోసం
www.manaveluguepaper.in YouTube



మొదటిపేజీ తరువాయి

# మహిళా బిల్లు ముసుగులో దక్షిణాదిపై కుట్ర

డీలిమిటేషన్‌పై ఆందోళనలు చేయొద్దన్నారు. ఈ మేరకు సోమవారం 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లును ఆమోదింపచేసుకునేందుకు కేంద్రం హడావుడి చేస్తోందని విమర్శించారు. వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనను రెండింటినీ ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడం లేదని ప్రచారం చేస్తున్నదన్నారు. ఈ రెండూ ఒకదానికొకటి సంబంధం లేనివని, రెండింటినీ విడదీసి వేరువేరుగా చర్చించాలని కోరారు. దక్షిణ, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డీలిమిటేషన్ తాత్కాలిక రాజకీయ లాభమని, కానీ దేశానికి తీరని నష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యమైనదని చెప్పారు. అన్ని పార్టీలతో చర్చించి కేంద్రం సరైన నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి కోరారు. ఇప్పటికీ ప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదంటూ మన దేశంలో పురుషులతోపాటు మహిళలకు సమానావకాశాలను కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్‌సభ స్పీకర్‌గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా, రాజ్యాంగ బద్ధమైన అనేక పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందన్నారు. మహిళల నాయకత్వంలో పనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తీసుకొచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు.. బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలో ఆమోదం పొందలేదు అని వివరించారు. ఇంతకాలం మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదన్నారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, 2026 జనాభా లెక్కల తర్వాత గెజిట్ ఆధారంగా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారని తెలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 543మంది లోక్‌సభ సభ్యుల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తే 181 మహిళలు ఎన్నికయ్యేందుకు అవకాశం ఉండేదన్నారు. చట్టాన్ని లోక్‌సభలో ఆమోదించినప్పుడే అమలు చేయకుండా కొర్రీలు పెట్టి మహిళలకు రిజర్వేషన్లు బీజేపీ దూరం చేసిందని ఆరోపించారు. 2026 జనాభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారని ఆక్షేపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్‌సభతోపాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయొచ్చన్నారు.

మహిళా రిజ ర్వేషన్లు, పునర్విభజనను కలపడంలో రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్ల బిల్లు తీసు కొస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతోపాటు కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. మహిళల రాజకీయ సాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉందని, నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నారని విమర్శించారు. గతంలో నియోజకవర్గాల పునర్విభజన మూడుసార్లు జరిగింది.. 1967లో 520 సీట్లకు పెంచారు, 1976లో 542 సీట్లకు పెంచారు.. తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543కి చేరిందని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పక డ్బందీగా అమలు చేయడం వల్ల జనాభా తగ్గింది.. ఉత్తరాదిలో అది అమలు కాకపోవడంతో జనాభా విపరీతంగా పెరిగింది.. ఇందిరాగాంధీ ఈ విషయాన్ని గమనించి లోక్‌సభ సీట్ల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేయాలని నిర్ణయం తీసుకున్నారని, 25 ఏళ్ల వరకు సీట్ల పెంపును ఇందిరాగాంధీ నిషేధించారని తెలిపారు. 2001లో వాజ్‌పేయి పునర్విభజనపై చట్ట సవరణ చేయడంతో 2009లో తెలంగాణకు 17, ఆంధ్రాకు 25 ఎంపీ సీట్లు వచ్చాయి.. దాంతో తెలంగాణకు 119, ఏపీకి 175 శాసనసభ సీట్లు పెరిగాయని పేర్కొన్నారు. 2026 వరకు చట్టపరంగా సీట్ల పెంపుపైన నిషేధం విధించారన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పునర్విభజనకు ఒప్పుకోమని దక్షిణాది రాష్ట్రాలు నిరసన తెలపడంతోపాటు ప్రధానికి లేఖ రాశాయని, దీంతో దామాషా ప్రకారం అని చెబుతున్నారన్నారు. యాభై శాతం సీట్లు పెంచుతామని అంటున్నారు.. 20 సీట్లు ఉన్న కేరళకు, 80 సీట్లు ఉన్న యూపీకి ఉన్న అంతరం ప్రస్తుతం 60 సీట్లు మాత్రమే.. కానీ యాభై శాతం పెంచితే 90 సీట్లకు గ్యాప్ పెరుగుతుంది.. తెలంగాణకు, యూపీకి 94 సీట్ల అంతరం పెరుగుతుంది.. దక్షణాదిలో 130 సీట్లు ఉన్నాయి.. 50 శాతం పెరిగితే 195 అవుతాయి.. 413 సీట్లు ఉత్తరాదిలో ఉన్నాయి, 50 శాతం పెంచితే 621 అవుతాయి. దక్షిణాది, ఉత్తరాది మధ్య అంతరం 412 నుంచి 620 సీట్లకు పెరుగుతుందని వివరించారు. బీజేపీ హయాంలో దక్షిణాది రాష్ట్రాలకు రాష్ట్రపతి నుంచి కీలకమైన ఏ పదవినీ ఇవ్వలేదని తెలిపారు. బలహీనుడు, బలవంతులు మధ్య చర్చలు జరగవు.. సమానస్థాయి ఉన్న వారి మధ్య చర్చలు ఉంటాయి.. రాజకీయంగా ద్వితీయ శ్రేణి రాష్ట్రాలను మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.. చిన్న రాష్ట్రాలకు కూడా సమస్య ఉండబోతుంది.. ఢిల్లీ, పంజాబ్ వంటి రాష్ట్రాలు రాజకీయ మనుగడ కోల్పోతాయి.. దక్షిణాది రాష్ట్రాలతోపాటు చిన్న రాష్ట్రాలకు తీరని విఘాతం కలుగుతుందని రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ప్రాతిపదకన సీట్లు పెంచాలో మొదట చర్చించాలి.. 50శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పారు అంటూ ప్రశ్నించారు. రాజకీయ అవసరాల కోసం 50 శాతం సీట్లు అంటున్నారు.. దేశ మనుగడకు అది మంచి కాదని, ఇది పార్టీలకు సంబంధించినది కాదు.. ప్రజలకు సంబంధించినది అని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు, నక్సలైట్ లాంటి సమస్యలు వివక్ష వల్లనే వచ్చాయంటూ వివక్షను ఇంకా పెంచడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోందని, అందుకే మహిళ బిల్లు ముసుగులో అడ్డుపడుతున్నారని విమర్శించారు.

తక్షణమే మహిళా రిజర్వేషన్ బిల్లు అమ లు చేయాలి.. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి.. దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక రాజధానులు.. ఉత్తరాది రాష్ట్రాలు రాజకీయ రాజధానులు.. పన్నులు కట్టడం, సలామ్ చేయడానికి మేం వ్యతిరేకం.. సీట్ల పునర్విభజనపై హైబ్రిడ్ మోడల్‌ను నేను ప్రపోజ్ చేస్తున్నానని సీఎం అన్నారు. పెంచాలనుకుంటున్న 272 సీట్లలో 136 సీట్లు ప్రొరేటా ప్రకారం, 136 సీట్లు జీఎస్ డీపీ ప్రకారం చేయాలి.. స్థూల ఉత్పత్తిలో అత్యధికంగా భాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారు.. దేశానికి దక్షిణ భారతదేశం ఆదాయాన్ని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం.. మమ్మల్ని ఎలా శిక్షిస్తారని నిలదీశారు. 2028 మార్చి వరకు ఈ ప్రక్రియను పూర్తి చేయొచ్చు.. కానీ హడావుడిగా చేసి దక్షిణ, ఉత్తరాది మధ్య గ్యాప్ పెంచొద్దని సూచించారు.

**పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం**

రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో సీట్ల పర్సంటేజీలు కాదు నెంబరు ముఖ్యమన్నారు. వాజ్‌పేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని, నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితోనూ చర్చలు చేయలేరని గుర్తు చేశారు. బాగా పనిచేస్తున్న రాష్ట్రాలను శిక్షించవద్దన్నారు. 1980 ఏప్రిల్ 6 బీజేపీ ఏర్పాటైంది.. ఇప్పటివరకు 15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కానీ ఇప్పటి వరకు పార్టీ అధ్యక్షురాలిగా ఒక్క మహిళ నియామకమూ జరగలేదని వ్యాఖ్యానించారు. బీజేపీకి మహిళల పట్ల గౌరవం, చిత్తశుద్ధి ఏమాత్రం ఉన్నాయో అర్థమవుతున్నదన్నారు. ఇందిర, సోనియా గాంధీల నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా బీజేపీ న్యాయం చేస్తుందా అని నిలదీశారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు.

ఆయన వ్యా ఖ్యలు దక్షిణాది రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ, మహి ళలకు వ్యతిరేకమన్నారు. తమ ఎంపీలు తెలం గాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజనపై కూడా పోరాడతారు అని స్పష్టం చేశారు. దక్షి ణాది రాష్ట్రాలతోపాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అన్నారు. 60 యేళ్లలో మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది.. అయితే 46 యేళ్లలో ఒక్క మహిళను కూడా పార్టీ అధ్యక్షురాలిని బీజేపీ చేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్ పదవి కూడా ఇవ్వలేదు.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహిళలను చూస్తున్నారు.. స్వాతంత్ర్యం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్‌దేనని అన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతోపాటు ఢిల్లీ, పంజాబ్ వంటి చిన్న రాష్ట్రాలకు దీనిపై లేఖ రాస్తానన్నారు.

# 20న కేసీఆర్ సభకు ఏర్పాట్లు

సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించింది. ముఖ్యంగా జగిత్యాల జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి ప్రత్యేక ఇన్‌చార్జిలను కేటీఆర్ ఖరారు చేశారు.

### నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జిలు

జగిత్యాలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి (ఎమ్మెల్యే, జనగామ), కోరుట్లకు వేముల ప్రశాంత్ రెడ్డి (ఎమ్మెల్యే, బాల్కొండ), ధర్మపురికి తక్కల్లపల్లి రవీందర్ రావు (ఎంఎల్సీ), వేములవాడకు బాల్క సుమన్ (మాజీ ఎమ్మెల్యే), చొప్పదండికి పెద్ది సుదర్శన్ రెడ్డి (మాజీ ఎమ్మెల్యే)లను నియమించారు.

# మరోమారు ఎదురు కాల్పులు

తీసుకోవాలని స్థాని కులకు హెచ్చరికలు జారీ చేశారు. మి గిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వెలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ మరికొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చని భద్రతా వర్గాలు చెబుతున్నాయి.

మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందడం, పలు వురు తప్పించుకోవడం పరిస్థితి తీవ్రతను సూచి స్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కూం బింగ్ ఆపరేషన్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# కొత్త దిక్సూచి భూభారతి

పారదర్శకంగా సులభంగా మార్చిందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాదిమంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని గత ఏడాది ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించామని చెప్పారు. రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారిందన్నారు. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచిందన్నారు. భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించిందని, ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకుపైగా ప్రజలు దీన్ని సందర్శించారని, సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారని తెలిపారు. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలందించేందుకు రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎనఐసితో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభిమని మంత్రి పొంగులేటి వివరించారు. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తామని, ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తామని చెప్పారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించామని, మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీ సర్వే పనులు కొనసాగిస్తున్నామని, జిల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నామని, సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తామని కూడా వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఇలా సర్వే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటినుంచి ఈ 77 సంవత్సరాలలో 2.29కోట్లకు చేరాయని, వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకున్నామని, శిక్షణ ఇచ్చి 5,520మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశామని, భూ విస్తీర్ణాన్నిబట్టి ప్రతి మండలానికి నలుగురి నుంచి ఆరుగురు సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించామని, గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశామని, త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నామని, భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటివరకు 3.80 లక్షల పాస్ బుక్‌లు జారీ చేశామని మంత్రి పొంగులేటి వివరించారు.

# దార్శనికుడు అంబేద్కర్

వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎస్సీ. ఎస్టీ సబ్ ప్లాన్ అమలుతోపాటు రాష్ట్రంలో దళిత, గిరిజన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందని, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో గతంలో ఎప్పుడూ లేని విధంగా మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు ప్రజా ప్రభుత్వం పెంచిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. దీంతో అన్ని వర్గాలు, అన్ని మతాల పిల్లలు ఒకేచోట నాణ్యమైన విద్యా బోధనను అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మంత్రి సీతక్క ఘన నివాళులు**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పాత్ర దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభు త్వం కట్టుబడి పనిచేస్తున్నదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

# వొచ్చే విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూ న్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుం ది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపో ర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

## వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే

ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. విదేశాల్లో మైనింగ్ ప్రయత్నా లు చేపట్టామని తెలిపారు. రక్షణ రంగం, ఎల క్ట్రి వెహికల్స్, గ్రీన్ ఎనర్జీకి క్రిటికల్ మినరల్స్ కీలకమని.. ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## దేశ ఔన్నత్యాన్ని నిలిపేందుకు కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్

బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతికి అంబేద్కర్ కృషిని వారు చేసిన సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో వివక్షా రహిత సామాజిక సమానత్వం కోసం, వర్ణ కుల మత లింగ భేదాలు లేకుండా భారతదేశ ఔన్నత్యాన్ని నిలిపే దిశగా కృషి చేసిన మహాదార్శనికుడు అంబేద్కర్ అని కేసీఆర్ అన్నారు.

భారత సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక సంబంధాల్లో మానవీయత ఫరిడవిల్లి, విశ్వనరుడుగా భారత పౌరుడు ఎదిగేందుకు దోహదం చేసేలా, రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, దేశ ఫెడరల్ వ్యవస్థ బలోపేతానికి అంబేద్కర్ కృషి మహోన్నతమైనదని అన్నారు. దళిత బహుజన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఆశయాల సాధనకోసం మొదటి పదేండ్ల పాలనలో తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం విప్లవాత్మక కార్యాచరణను అమలు చేసిందని గుర్తు చేశారు.నూతన రాష్ట్రంలో అంబేద్కర్ పేరుతో సచివాలయాన్ని నిర్మించుకున్నామని, ఆకాశమంత ఎత్తున అంబేద్కర్ ప్రతి రూపాన్ని, విగ్రహం రూపంలో హైద్రాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించుకున్నామన్నారు.

# తండ్రి ఆశయ సాధనకు అహర్నిశలు కృషి

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



ముత్తారం ఏప్రిల్ 13: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో ముందుగా శ్రీపాద రావు విగ్రహానికి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, చింతకుంట విజయ రమణారావు,మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, కటకాం మృత్యుంజయం, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రైవేటు గార్డెన్లో శ్రీపాద ట్రస్ట్ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో పుష్పగిరి హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచితంగా కంటి పరీక్షలు ,ఉచిత కంటి శస్త్ర చికిత్సలు,ఉచిత కళ్లద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ శ్రీపాదరావు చేసిన ప్రజాసేవను గుర్తు చేసుకుంటూ ఆయన ప్రజల పట్ల చూపిన నిబద్ధత సేవా భావం ఆదర్శప్రాయం అని తండ్రి ఆశయ సాధన కొరకు కొడుకులు అయిన మంత్రి శ్రీధర్ బాబు,శ్రీను బాబులు అహర్నిశలు ప్రజల కోసం ప్రాంత అభివృద్ధి కొరకు పని చేస్తారని అన్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు చేయాలని చూపుతున్న ప్రేమకు ప్రతిరూపంగానే మీ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని,పేద ప్రజలకు తోచిన సాయం చేయడం లో ఎంతో ఆనందంగా ఉంటుందని ఉన్నారు. ఎవరెన్ని అక్కరకు రాని మాటలు మాట్లాడిన తాను పట్టించుకోనని ప్రాంత అభివృద్ధి పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడడమే తమ లక్ష్యమని అన్నారు.చివరకు గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేసిన తర్వాతనే వచ్చే ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు.ముత్తారంలో నిరుపేద కుటుంబాలకు ఇద్దరికీ ఇందిరమ్మ ఇళ్ల కొరకు ముగ్గు పోశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కొరకు పథకాలను రూపొందించి పక్కాగా అమలు చేయడం జరుగుతుందన్నారు ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలును ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ఉచిత బస్సు ఉచిత కరెంటు 500 సిలిండర్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.మండలంలో కంటి వైద్య శిబిరం విజయవంతం చేయడంలో కృషి చేసిన మంత్రి వ్యక్తిగత సహాయకుడు మహేందర్ యాదవ్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్,పలువురు సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీస్

మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రి య ను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (టీజీటీఎస్) నిర్వహించిందని, కమిటీ నిర్ణ యాల ప్రకారం సరఫరాకు ఒప్పందం చేసుకున్నారని, ఇందులో తన ప్రమేయం లేదని మంత్రి స్పష్టం చేశారు. అయినప్పటికీ తన ప్రతిష్టను దెబ్బతీసేలా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మొత్తం టెండర్ విలువ రూ.44.42 కోట్లే ఉన్నప్పటికీ రూ.30 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం అసంబద్ధమని, ఇది పూర్తిగా ఆధారాలు లేని ఆరోపణ అని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక్కో మొబైల్ ఫోన్‌ను రూ.11,650కే కొనుగోలు చేశామని, ఇతర రాష్ట్రాల కంటే తక్కువ ధరకు టీజీటీఎస్ ద్వారా కొనుగోలు చేసినట్టు తెలిపారు. అంగన్‌వాడి మొబైల్ ఫోన్ల కొనుగోలుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సూచనల మేరకే టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని మంత్రి వివరించారు. బీఆరఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా వేదికల్లో జరుగుతున్న దుష్ప్రచారానికి పార్టీ అధినేతగా కేసీఆర్ బాధ్యత వహించాలని మంత్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు 48 గంటల్లో సోషల్ మీడియా పోస్టులను తొలగించి బీఆరఎస్ పార్టీ, కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆ నోటీసులో హెచ్చరించారు. అనంతరం ప్రజాభవన్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క అంగన్‌వాడీలకు మొబైల్స్ కొనుగోలు విషయంలో బీఆరఎస్ పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తోందని అన్నారు. వ్యక్తిగతంగా ఎవరైనా ఆరోపణలు చేస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదని, కానీ అవాస్తవాలను పార్టీ అధికారిక సోషల్ మీడియా వేదికల్లో ప్రచారం చేయడం వల్లే ఆ పార్టీ అధినేత కేసీఆర్‌కు లీగల్ నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని తెలిపారు. పార్టీ అధినేతగా కేసీఆర్ బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. గతంలో కూడా ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు తాను కేసీఆర్‌కు లీగల్ నోటీసు పంపించినట్టు గుర్తుచేశారు. 'తప్పును పది సార్లు చెబితే నిజం కాదు. రూ.44 కోట్ల టెండర్‌లో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం హాస్యాస్పదం' అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడినప్పుడు తాను గట్టిగా సమాధానం ఇచ్చిన తరువాత తనపై దుష్ప్రచారం ప్రారంభమైందని ఆమె గుర్తు చేశారు.

# మళ్లీ యుద్ధ మేఘాలు

సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొ న్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విష యంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్–ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ దుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్న ట్టు అంతర్జాతీయ డియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు డియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ దుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు.

# హోర్ముజ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

సదుద్దేశంతో వెళ్లామని చెప్పారు. ఒప్పందం అంగుళం దూరంలో ఉండగా యూఎస్ తన లక్ష్యాలను, ఉద్దేశాలను మార్చుకుందని ఆరోపించారు. మునుపటి అనుభవాల నుంచి ఎలాంటి గుణపాఠాలను అమెరికా నేర్చుకోలేదని అన్నారు. మంచి భావాలుంటే చివరకు మంచే జరుగుతుందని అన్నారు. మనసులో శత్రుత్వం ఉంటే తుదకు అదే మిగులుతుందని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. సోమవారం హోర్ముజ్‌లో నౌకల ట్రాఫిక్ స్తంభించిపోయిందని లాయిడ్స్ లిస్ట్ ఇంటెలిజెన్స్ అనే మారిటైమ్ సంస్థ తాజాగా పేర్కొంది. హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న ట్రంప్ ప్రకటన తరువాత నౌకల రాకపోకలు నిలిచిపోయాయని పేర్కొంది. ఎలాంటి ఒప్పందం లేకుండా ఇరాన్‌తో చర్చలు ముగియడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మాత్రం కొనసాగుతోందని అన్నారు. ఇరాన్ మళ్లీ చర్చలకు వస్తుందా? రాదా? అనేది తనకు ఇక అనవసరమని కూడా చెప్పారు. ఇప్పటికే ఇరాన్ పరిస్థితి దగజారిందని, మిలిటరీ ధ్వంసమైపోయిందని చెప్పారు. శాంతి చర్చలు విఫలమవడానికి అమెరికానే కారణమని ఇరాన్ ఆరోపించింది. యుద్ధాన్ని ముగించేందుకు అమెరికాతో ఇరాన్ చిత్తశుద్ధితో సంప్రదింపులు చేసింది. కానీ, ఇస్లామాబాద్ ఒప్పందానికి కొన్ని అంగుళాల దూరంలోనే చర్చలు కుప్పకూలాయి. అతివాద భావజాలం, లక్ష్యాలు మారడం, నిర్బంధం వంటివి మాకు ఎదురయ్యాయి. మంచి చేస్తే మంచి జరుగుతుంది. చెడు చేయాలని చూస్తే శత్రుత్వమే మిగులుతుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి పోస్ట్ చేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: మాజీ ఎంపీ నామ

**- అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సాగిన కేసీఆర్ పదేళ్ల పాలన : మాజీ ఎంపీ నామ**




**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కట్టుబడి కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధిలో అంబేద్కర్ స్ఫూర్తి కీలకమని పేర్కొంటూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నూతన సచివాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టడం, అలాగే హైదరాబాద్‌లో 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆచరణలో చూపించిందని చెప్పారు. రైతులకు రైతుబంధు, దళిత, బీసీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినట్టు వివరించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తొలిసారిగా దళితబంధు వంటి విప్లవాత్మక పథకాన్ని ప్రవేశపెట్టి దళిత వర్గాల ఆర్థిక పురోగతికి దోహదపడిందని తెలియజేశారు. అలాగే తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలోనే అత్యధిక సంఖ్యలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేసి, దళిత బహుజన పిల్లలకు ఉచిత విద్యను అందించి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్‌సభలో తన వంతు కృషి చేసినట్లు నామ నాగేశ్వరరావు వెల్లడించారు.

# మండల ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించండి

బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**కూసుమంచి మన వెలుగు ప్రతినిధి :** కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి మండల ఎమ్మార్వో గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డి సైదులు గారిని మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలియజేస్తూ, సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా కూసుమంచి మండల ప్రజలు, ముఖ్యంగా రైతులు చాలా మంచి వారు, అమాయకులు అని వారు వివిధ పనులు నిమిత్తం కార్యాలయము వద్దకు వచ్చినప్పుడు హెల్ప్ డెస్క్ ద్వారా వారి సమస్యలు కనుగొని సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ చూపాలని ఎమ్మార్వో గారిని కోరడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలో ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కావున సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, బోనస్ చెల్లించాలి అని విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిట్టల వేణు గుండా విజయ్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా

**-- విద్యా నాణ్యతకు నూతన దిశ**




**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల కు 2026--27 విద్యా సంవత్సరం నుండి స్వయంప్రతిపత్తి (రూబ్‌శీఅశీఎశీబం) హోదా లభించినందుకు కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల మహిళా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో స్థాపించిన మా కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా రావడం గర్వకారణమని, ఈ హోదాతో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఆధునిక పాఠ్య ప్రణాళికలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణా కార్యక్రమాలు అమలు చేస్తాము. మహిళా సాధికారతకు ఇది మరో ముందడుగు అని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ స్వయంప్రతిపత్తి హోదా వల్ల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి అవకాశం లభించింది. నూతన సిలబస్ రూపకల్పన, పరిశోధన, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్మెంట్, హ్యాకథాన్‌లు వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని, మా అధ్యాపకులు ఈ విజయానికి ప్రధాన ఆధారం, వారి నిబద్ధత, కృషి, విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధ వల్లే ఈ హోదా సాధ్యమైందని, రాబోయే రోజుల్లో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌లు, రీసెర్చ్ అవకాశాలు పెంచి, అధ్యాపకుల నైపుణ్యాలను మరింత పెంపొందించడానికి చర్యలు తీసుకుంటామని,
మహిళా విద్యార్థుల సాధికారత మా సంస్థ స్థాపన లక్ష్యం. ఈ స్వయంప్రతిపత్తి హోదా ద్వారా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించగలుగుతామని, వారిని సాంకేతికంగా, సామాజికంగా, నాయకత్వ లక్షణాలతో అభివృద్ధి చేసి సమాజంలో మార్పు తీసుకురాగల నాయకులుగా తీర్చిదిద్దడం మా ధ్యేయం అని తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు స్వయంప్రతిపత్తి హోదా రావడం చాలా ఆనందంగా ఉందని,ఈ హోదా ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించే అవకాశం లభించిందని. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు చేసి, ప్రాక్టికల్ నాలెడ్జ్‌పై ఎక్కువగా దృష్టి పెడతామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు.




# రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలి : మధిర రూరల్ సిఐ మధు






**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని మధిర రూరల్ సిఐ మధు అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం నుంచి 18వ తేదీ వరకు 'అరైవ్–అలైవ్' కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఈరోజు మధిర రూరల్ మండలం మాటూరు గ్రామలో అవగాహన కార్యక్రమం నిర్వహించి హెల్మెంట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా సరైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. –ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదని, వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షిత ప్రయాణం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్సై లక్ష్మి భార్గవి, స్థా బినిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రూ. 79,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**ఖమ్మం రూరల్ మన వెలుగు ప్రతినిధి:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28 29 30 వార్డులకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 179,500 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు. ఈ చెక్కులు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గ సిఫారసు ద్వారా లభించాయి. చెక్కులు అందుకున్న వారిలో గోలి ఇంద్ర 18,500, గోలి హర్షిని రూ. 17,000, మామిడి అంజయ్య రూ. 25,000, పానమాకుల ఎలిశయమ్మ రూ. 19,000, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు 28 డివిజన్ కౌన్సిలర్ దండి రంగారావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, సిపిఐ మండల నాయకులు, 29, డివిజన్ సిపిఐ కార్యదర్శి వెంపటి రాము, 28డివిజన్ సిపిఐ కార్యదర్శి లాగిశెట్టి రమేష్, సిపిఐ మున్సిపాలిటీ నాయకులు యోబు కుమార్,బుర్లె రాము,బుద్ధి రాధా కృష్ణ, రమేష్, ఆనంద్, మరియు యువజన సంఘ నాయకులు, మిరియాల నరుణ్ తేజ్, చింతల ఉదయ్, కొక్కు రితిక్, సంజయ్ పాల్గొన్నారు

# రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం...

**- ప్రమాదాలను అరికడదాం**

**- జవహర్ నగర్ ఎస్హెచ్ఓ సైదులు**





**జవహర్ నగర్,మన వెలుగు ప్రతినిధి :** రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను అరికడదామని, ప్రతి ఒక్కరూ హెల్మెంట్ ధరించి సురక్షితంగా గమ్యాన్ని చేరాలని జవహర్ నగర్ ఎస్హెచ్ఓ సైదులు పిలుపునిచ్చారు. అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా సోమవారం జవహర్ నగర్లో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని, ప్రమాదరహిత జవహర్నగర్ గా తీర్చిదిద్దేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. అనంతరం రోడ్డుపై గల గుంతలను పూడ్చుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్సై రామునాయక్, జీహెచ్ఎంసీ అధికారులు సందీప్, నవీన్ గౌడ్, కాలనీవాసులు యాకస్వామి, సరిత, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పనుల్లో... ప్రజల భాగస్వామ్యం అభినందనీయం

**- మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్**





**జవహర్ నగర్, మన వెలుగు ప్రతినిధి :** ప్రగతి పనుల్లో... ప్రజల భాగస్వామ్యం అభినందనీయమని మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ చంద్రపురికాలనీ డివిజన్లోని ముత్తుస్వామి కాలనీలో మాజీ కార్పొరేటర్ నిహారిక గౌడ్ రూ. 75 వేలు, కాలనీవాసులు సహకారంతో సోమవారం భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బూడిద వెంకటేష్, మహేదర్ యాదవ్, భాస్కర్ గౌడ్, అనిల్ ముదిరాజ్, కిషోర్, కిరణ్, రవి, కర్ణాకర్, రాములమ్మ, యాదలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ దండి రంగారావుకు ఘన సన్మానం



**ఖమ్మం రూరల్ మన వెలుగు ప్రతినిధి:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28వ డివిజన్ కౌన్సిలర్ దండి రంగారావుని ఖమ్మం జిల్లా జేసీబీ ఓనర్స్ మరియు ఆపరేటర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఘనంగా ఆయన నివాసం వద్ద సన్మానించారు. ఈ సందర్భంగా పూల మాలలు వేసి శాలువతో సత్కరించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ...పార్టీలకు అతీతంగా అసోసియేషన్ కు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేసీబీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంపటి స్వామి, జిల్లా మరియు వరంగల్ క్రాస్ రోడ్ సమితి సభ్యులు పుణ్యకోటి, వెంపటి వెంకటేశ్వర్లు, ధనియాల సుధాకర్, వెంపటి పృథ్వి, కత్తి రాము, శ్రీశైలం బీరయ్య సుమన్, జేసీబీ ఆపరేటర్ సభ్యులు మహేందర్, సాయి, వినయ్, సంపత్, మహేష్, వెంకటేష్, నాగరాజు, మున్సిపాలిటీ సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, వెంపటి శీను, వెంపటి రాము, వెంపటి వీరయ్య, మిరియాల నరుణ్ తేజ్, బుద్ధి రాధాకృష్ణ, బూరెల రాము, చింతల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ కమర్తపు కుటుంబానికి పరామర్శ

**- కమర్తపు మురళి కు మాతృమూర్తి భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన సీనియర్ జర్నలిస్టులు..**



**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:** పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, 24వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కమర్తపు మురళి కి మాతృ వియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి కమర్తపు బతకమ్మ సోమవారం ఉదయం అనారోగ్యంతో పరమపదించారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే సీనియర్ జర్నలిస్టులు షేక్ జానిపాషా , సంతోష చక్రవర్తి, పద్మశాలి సంఘం నేతలు శ్రీనివాస్ లు వారి నివాసానికి చేరుకుని బతుకమ్మ భౌతిక ఖాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.. ఈ మేరకు కార్పొరేటర్ కమర్తపు మురళి, కమర్తపు రవీందర్, కమర్తపు కిరణ్ లను పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు..

# ఇంటర్ ఫలితాల్లో అన్నయ్యల అద్భుత ప్రతిభ...

**దమ్మాయిగూడ**



**మన వెలుగు ప్రతినిధి:** కుటుంబానికి గర్వకారణం మా అన్నయ్యలు ఇంటర్ ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి సాధించిన విజయాలు కుటుంబ సభ్యులను ఆనందోత్సాహాల్లో ముంచెత్తాయి. చదువుపై నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగిన వీరు తమ లక్ష్యాలను సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రతి రోజూ కష్టపడి, లక్ష్యాన్ని ముందుంచుకుని చదివిన వారి ప్రయాణం విజయవంతమవడం వెనుక ఉన్న శ్రమ, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఫలితాలు కేవలం మార్కులు మాత్రమే కాదు, వారి నిబద్ధతకు నిదర్శనమని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు.
చింతం అవంత్ వర్మ, చింతం విప్రవ్ వర్మ, చింతం విశాంక్ ఆర్యన్ అన్నయ్యల విజయంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వారి ఈ విజయాలు మరెందరికో ప్రేరణగా నిలవాలని కోరుకుంటున్నారు.

-- చింతం అన్విత వర్మ

# ప్రారంభమైన చీర్యాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు





**- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు...**

**కీసర,మన వెలుగు ప్రతినిధి :** కీసర మండలంలోని చీర్యాల గ్రామంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి అష్టాదశ 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అశేష భక్తుల మధ్య భక్తిశ్రద్ధలతో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన నవ కళాశాభిషేకం, విశ్వక్సేన పూజ, అగ్ని ప్రతిష్టతో శ్రీ సుదర్శన నారసింహ హోమం, వేద పండితుల మంత్రోచ్ఛరణ తో ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ లు స్వామివారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేదపండితుల తో కలిసి పూర్ణకుంభంతో ఎమ్మెల్యేలకు స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి గౌడ్ తదితరులు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ధర్మకర్తలు మాట్లాడుతూ మంగళ, బుధ వారాలలో రెండు రోజులపాటు ఈ బ్రహ్మోత్సవాలు ఉంటాయని వారు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు, వైద్య సేవలు నిరంతరం నిర్వహిస్తామని వారు తెలిపారు.

# మణుగూరు లో ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి పర్యటన



**మణుగూరు,**
**మన వెలుగు ప్రతినిధి :** పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యురాలు, ఫైర్ బ్రాండ్ నేత రేణుక చౌదరి పర్యటన ఘనంగా జరిగింది. గురజాల గోపి రేణుక చౌదరి కి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు మరియు స్థానిక మహిళా నేతలు పాల్గొన్నారు. కార్యకర్తలు కొమ్ము డ్యాన్స్, టపాసులు, డబ్బు చప్పులతో ఉత్సాహభరితంగా స్వాగతం చేశారు.తదుపరి కార్యక్రమంలో, రేణుక చౌదరి మణుగూరు అంబేద్కర్ సెంటర్ పరిధిలోని క్యాంప్ కార్యాలయంలో రిజిస్టర్‌లో సంతకం చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గౌరవ వందనం చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి, కార్యకర్తలకు అభివాదం తెలుపుతూ ఉత్సాహంగా సంబురం చేశారు. అనంతరం గురజాల గోపి నివాసం లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొని తర్వాత కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గురజాల గోపి గారు ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన 300 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత





**కొత్తగూడెం,**
**మన వెలుగు ప్రతినిధి :** అక్రమంగా నిల్వ చేసిన 300 క్వింటాల పిడిఎస్ బియ్యం సీజ్ చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్ సోమవారం తెలిపారు .లక్ష్మీదేవిపల్లి మండలంలోని బంగారు చెలక గ్రామంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం అందినది. అట్టి సమాచారము మేరకు సంబంధిత గ్రామంలో తనిఖీలు నిర్వహించడమైనది.తనిఖీలలో భాగంగా, ఆ గ్రామంలోని శ్రీ శ్రీనివాస మోడరన్ రైస్ మిల్ (నాన్- సిఎంఆర్ విభాగం) వద్ద సుమారు 607 ప్లాస్టిక్ బస్తాలలో 300.00 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించడమైనది. ఈ పీడీఎస్ బియ్యాన్ని చట్టపరమైన నిబంధనల ప్రకారం సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.ఈ తనిఖీలలో భద్రాద్రి కొత్తగూడెం డి సి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, కొత్తగూడెం డిప్యూటీ తహసిల్దార్ మహేష్ ,భద్రాచలం డిప్యూటీ తాసిల్దార్ గుండు రాజులు , ఎల్లందు యుడిఆర్ఐ సోయం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత

**– పోలీస్ కమిషనర్**

**ఖమ్మం మన వెలుగు ప్రతినిధి:**
రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. – ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోండి

**- ఎంపి రేణుక చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయినా కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కల్పనా చౌదరి**

**కొత్తగూడెం, మన వెలుగు ప్రతినిధి :** భద్రాద్రి జిల్లా పర్యటనలో ఉన్న రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాక అధ్యక్షురాలు కల్పనా చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని రేణుక చౌదరికి అందించిన అనంతరం ఆమెను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపి తో జరిపిన భేటీలో జిల్లాలో తమ ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవలు వివరించి క్షేత్ర స్థాయిలో ఉన్న పలు సమస్యలను, రేణుక చౌదరి దృష్టికి తీసుకెళ్లి గ్రామీణ ప్రాంత అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా ప్రముఖులు, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విశాంక్ ఆర్యన్

**- 464 మార్కులతో**
**కాలేజ్ టాపర్‌గా కిరీటం, డబుల్ సెలబ్రేషన్**

**దమ్మాయిగూడ, ఏప్రిల్ 12 మన వెలుగు ప్రతినిధి:**
మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడకు చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి చింతం విశాంక్ ఆర్యన్ తన ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి కాలేజ్ టాపర్‌గా నిలిచి సత్తా చాటాడు. విశాంక్ ఆర్యన్ తల్లిదండ్రులు చింతం స్వప్న, స్థానిక విజయక్రాంతి రిపోర్టర్ చింతం భాస్కర్ దంపతుల పెద్ద కుమారుడు. చిన్నప్పటి నుంచే చదువులోనూ, ఇతర కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ అద్భుత ప్రతిభ కనబరిచిన విశాంక్, తన కృషి, క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించాడు. కాప్రా పరిధిలోని కాల్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసిన అతడు, ప్రస్తుతం కర్మన్ ఘాట్ ప్రాంతంలోని గురు శిక్షణ జూనియర్ కాలేజీలో చదువుతున్నాడు. కాలేజ్ యాజమాన్యం, ఉపాధ్యాయులు అతని ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహిస్తాడని అభినందించారు.
ఇంటర్ ఫలితాల్లో అగ్రస్థానం సాధించడంతో పాటు, ఇదే రోజు అతని జన్మదినం కావడం విశేషం. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, కాలేజ్ యాజమాన్యం, స్నేహితులు, బంధువులు కలిసి అతనికి అభినందనలు తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దమ్మాయిగూడలో వ్యాపారం నిర్వహిస్తున్న అతని తల్లిదండ్రులు కుమారుడి విజయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం చేయండి: టౌన్ ఏసీపీ



**ఖమ్మం, మన వెలుగు ప్రతినిధి :**
ద్విచక్ర వాహనదారుల ప్రాణ రక్షణ కోసం ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన ప్రయాణాలను ప్రోత్సహించేందుకు ఖమ్మం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో హెల్మెట్ అవగాహన ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బల్లేపల్లి లో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "హెల్మెట్ ఆన్.. లైఫ్ ఆన్" వంటి నినాదాలతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుతూ, ప్రమాదాల సమయంలో తల గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షిస్తుందో వివరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. మనకోసం, మన ఇంటి వాళ్లు ఎదురు చూస్తుంటారని, మన ప్రాణాలు మన కుటుంబానికి ఎంతో ముఖ్యమని గుర్తించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

# హెల్మెట్, సీటు బెల్ట్ ధరించిన వారికి పూలతో స్వాగతించిన పోలీసులు





**ఖమ్మం ప్రతినిధి, మన వెలుగు ప్రతినిధి :**
రోడ్డు భద్రతను, ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా ప్రోత్సహించడానికి నగరంలో హెల్మెట్, సీటుబెల్ట్ ధరించిన వాహనదారులను అభినందిస్తూ ఖమ్మం వన్ టౌన్ పోలీసులు పూలతో స్వాగతం పలుకుతూ.. ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఖమ్మం వన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ, మరణాల రేటును తగ్గించేందుకు రోడ్డు భద్రతనియమాలు పాటించేలా ప్రజలను సమాయత్వం చేసేందుకు హెల్మెట్, సీటు బెల్ట్ ధరించిన వారిని అభినందించడం, తద్వారా ఇతరులను కూడా ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రాణ రక్షణ ముఖ్యం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం. అలాగే, హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి పోలీసులు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. – ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలన్నారు. పేర్కొన్నారు.